నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 శనివారం 20 మే 2023



కొనసాగుతున్న వేసవి కరాటే, యోగా శిక్షణా శిబిరం

నవతెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్, సీనియర్ మాస్టర్ ఫౌండర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో వేసవి కరాటే, యోగా శిక్షణ శిబిరం కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటలకు మాస్టర్ వెంకటేశ్ విద్యార్థులకు ప్రత్యేక కరాటే. యోగా శిక్షణ అందజేస్తునారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ వెంకటేశ్ మాట్లాడుతూ గతనెల 30వ తేదీన వేసవి కరాటే. యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరాటేలో రాణించేవారికి రాష్ట్ర, జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్లకు తీసుకెళుతామని అన్నారు. వేసవి శిక్షణ వరకు కాకుండా నిరంతరం కరాటే, యోగా ప్రాక్టిస్ చేయాలని కోరారు. వచ్చేనెల 11వ తేదీన వేసవి ముగింపు కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

మద్యానికి బానిసై... సూసైడ్

పెబ్బేరు : మద్యానికి బానిసై ఊరు గాని చోట సూసైడ్ చేసుకున్నాడు. ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ధరూర్ మండలం వామనపల్లి గ్రామానికి చెందిన బోయ రాముడు 52 వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యం తోడు కావడం ఇంట్లో పరిస్థితులు ఇబ్బందులు తలెత్తడంతో ఈనెల 16వ తేదీన ఇంటి నుండి గొడవపడి బయలు దేరాడు. ఈ క్రమంలో రంగాపూర్ పుష్కర్ ఘాటు వద్దకు చేరుకొని మద్యం పురుగుల మందు కలుపుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం రాత్రి గ్రామస్తులకు కంటపడడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడు తమ్ముడు గోవింద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

అగ్నికి ఆహుతి హరితహారం ?

- చిన్న మొక్కలు నాటి పెద్ద వృక్షాలు కూల్చి
- బొగ్గు గా మార్చి లక్షలు గడిస్తున్న మాఫియా
- జిల్లాను చుట్టుముడుతున్న కాలుష్యం
- నాటిన ప్రతి మొక్కను కాపాడాలి
- మహబూబ్‌నగర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్





నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

2015 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎనిమిది దఫాలుగా హరితహారం ద్వారా మొక్కను నాటుతున్నారు. ప్రభుత్వ భూములు పాఠశాల ప్రహరీ లోపల ఖాళీ స్థలాలు రోడ్డుకు ఇరువైపులా మొక్కను నాటుతున్నారు. ప్రధానంగా రహదారికి ఇరువైపులా నాటే మొక్కల పరిస్థితి దయనీయంగా మారింది. ఉపాధి కూలీలు ప్రతిఏటా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుతారు. నాటిన మొక్కలకు ఏమాత్రం రక్షణ లేకపోవడంతో కొద్ది రోజులకే అవి ధ్వంసం అవుతాయి. నాగర్ కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే రహదారి కి 8 సంవత్సరాల క్రితం ఇరువైపులా మొక్కలు నాటారు. ఎడమవైపు మంగళూరు నుంచి భూత్పూర్ వరకు సామాజిక అడవులు ఉన్నందున చెట్లు బాగా పెరిగాయి. కుడివైపున మాత్రం వ్యవసాయ పొలాలు ఉండడం చేత పశువులు మేకలు నాటిన పడుతున్నాయి. కొంతమంది రైతులు అయితే చెట్లు పెరిగితే తమ పంట పొలాలకు నీడ వచ్చి దిగుబడి తగ్గుతుందని కారణంతో చెట్లను నరికేస్తున్నారు. ఎడమ వైపున చెట్లు పెద్ద వృక్షాలుగా మారగా కుడి వైపు మాత్రం ప్రతి ఏటా నాటుతున్నారు రైతులు వాటిని నరికేస్తున్నారు. మహబూబ్‌నగర్ నుంచి జడ్చర్ల జడ్చర్ల నుండి కర్నూలు వెళ్లే జాతీయ రహదారి ఇరువైపుల సైతం ఇదే పరిస్థితి నెలకొంది. మహబూబ్‌నగర్ నుంచి నారాయణపేట మక్తల్ కోస్గి ప్రాంతాలకు వెళ్లే రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం బిల్లులు తీసుకోవడం తర్వాత వాటిని ధ్వంసం చేయడం పరిపాటిగా మారింది. జడ్చర్ల నుంచి షాద్‌నగర్ కల్వకుర్తి నాగర్ కర్నూల్ రోడ్లు సైతం ఇదే పరిస్థితి నెలకొంది. పంచాయతీ రాజు రోడ్లు భవనాల శాఖ తోపాటు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా నా అధికారులు సమన్వయంతో నాటిన చెట్లు బతికించే లా చర్యలు తీసుకుంటే బాగు లేనిచో కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా అవుతుందనే విమర్శలు వస్తున్నాయి.

మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం 470 నర్సరీలు ఉన్నాయి. వీటి పరిధిలో ఈ ఏడాది 60 లక్షల నూట నలభై వేల చెట్లను పెంచుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 486 నర్సరీల్లో 85 లక్షల 85 వేల మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నాయి. నారాయణపేట జిల్లాలో 296 నర్సరీలు 50 లక్షల 50 వేల మొక్కలు నాటే ఎందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వనపర్తి జిల్లా లో 265 నర్సరీలలో 46 లక్షల 46 వేల మొక్కలు నాటే అందుకు మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా లో 279 నర్సరీలలో 46 లక్షల 46 వేల మొక్కలు పెంచుతన్నారు. ప్రతి ఏటా ఐదు నుంచి పది కోట్ల వరకు మొక్కను నాటుతున్నారు తప్ప వాటిని పెంచి పోషించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది. 2016లో రెండున్నర కోట్లు 2017 లో రెండు కోట్ల 75 లక్షలు 2018లో మూడు కోట్లు 19 లో మూడున్నర కోట్లు 20 లో నాలుగు కోట్లు 21 లో 375000 మొక్కలు నాటార. జిల్లాలో ఇప్పుడు ఎక్కడ చూసినా నాటిన మొక్కల ఆనవాళ్లు కనిపించవు.

బొగ్గుగా మారుతున్న వృక్షాలు

చిన్న చిన్న మొక్కలు పెంచుతున్న అధికారులు మహా వృక్షాలను బొగ్గు గా మారుస్తున్న మాఫియాను కట్టడి చేయడం లేదు. చిలక పెల్లి గ్రామ సమీపంలో అనేక వృక్షాలను బొగ్గు గా మార్చి లక్షలు గడిస్తున్నారు. ఎమ్మార్వో మైనింగ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహ రిస్తున్నారు. హరితహారం పేరుతో మొక్కలు నాటుతున్న ప్రభుత్వం మహా వృక్షాలను కూర్చుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు వారే చెప్పాలి. ఎలుక పిల్లి తో పాటు ఉ అనేకచోట్ల కంప చెట్లు వేప చెట్లు నెమలి చెట్లు తుమ్మ చెట్లను నరికి బొగ్గుగా మారుతున్న వైనం మనకు కనిపిస్తుంది. ఇప్పటికైనా మైనింగ్ అధికారులు సదరు వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వన్ బై అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా హరితహారం ద్వారా చెట్ల పెంపకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. వర్షాకాలం మొదలైంది అంటే చాలు మొక్కల పెంపకాలు అంటూ హడావుడి చేస్తారు. నాటిన మొక్కలను మాత్రం పర్యవేక్షణ మారుస్తున్నారు. రోడ్డు వెంట ఉన్న మొక్కలు అగ్నికి ఆహుతి అయిపోతున్నాయి. ఆరు నెలల వయసున్న మొక్కలను పెంచుతూ 60 సంవత్సరాలకు పైబడిన మహావృక్షాలు నరికేస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా నాటిన చెట్లను కాపాడటంలో పూర్తిగా విఫలమవుతున్నారు.కోట్లు ఖర్చు చేసి ఇ పెంచుతున్న హరితహారం మొక్కల సంగతేమోగానీ వందల సంవత్సరాల వయసున్న చెట్లను నరికి బూడిద చేస్తున్న పాలకులు ఏమాత్రం పట్టించుకోక పోవడం పట్ల పలు పార్టీలు ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాటిన ప్రతి మొక్కను బతికించాలి

జిల్లాలో హరితహారం పేరుతో లక్షల మొక్కలు నాటుతున్నారు. వాటిని బతికించడానికి చేసే ప్రయత్నాలు మాత్రం శూన్యం.విత్తన బంతుల ద్వారా వెదజల్లిన మొక్కలను ఉత్తర్వులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోరు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపడుతున్న హరితహారం లో భాగంగా నాటిన మొక్కలను బతికించదుకు కృషి చేయాలి.

కడియాల మోహన్
,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా
అధ్యక్షులు మహబూబ్‌నగర్

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారం



మహబూబ్ నగర్ : వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ కారణాలతో కాంగ్రెస్ పార్టీని గతంలో విడిచిన వారిని తిరిగి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నుంచి వెళ్లినవారు మళ్లీ పార్టీలోకి వస్తే వారికి సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత సీఎం కేసీఆర్ లో అభద్రతాభావం నెలకొందన్నారు. రానున్న ఎన్నికల్లో కర్నాటక ఎన్నికల ఫలితాల మాదిరిగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల బ్రోచర్ల ఆవిష్కరణ....

రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీల బ్రోచర్లను డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితర నాయకులు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొపే దిశగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్విజ్ పోటీల్లో పాల్గొనేవారు జూన్ 1 వరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 2న పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ వెబ్ లింకుతో కూడిన ఎస్ఎంఎస్ పొందడానికి 7661899899కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు. సమావేశంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి వినోద్ కుమార్, నాయకులు సీజే బెనహర్, వసంత, జహర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, సాయిబాబా. రాఘవేందర్ రాజు, రాములుయాదవ్, అవేజ్, రమేశ్, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



వీఓఏలా సమ్మె 33వ రోజు చేరింది. శుక్రవారం తెలంగాణ ఐకేపీవీవోఏలా ఉద్యోగుల సంఘం బొడ్డెమ్మలతో నిరసన తెలిపారు. సీఐటీయూ అనుబంధం మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో వినతి పత్రం ఇచ్చారు. వివోఏల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని మహిళా గ్రూపులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని వివోఏలకు 10 లక్షల ప్రమాద బీమా సాధారణ బీమా సౌకర్యం కల్పించాలని డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం టిటిడి కళ్యాణమండపం జరిగిన ధర్నాలు వివో ఏలు ఆటపాటలతో బొడ్డెమ్మలతో నిరసన తెలిపారు . కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంజుల రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బేగం, ఇందు మొగులయ్య శ్రీనివాసులు ఆంజనేయులు శ్రీలత రమాదేవి వెంకటయ్య కవిత దేవమణి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు



మహమ్మదాబాద్: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నంచర్ల గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో నంచర్ల గ్రామానికి చెందిన10మంది యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, మండల యువ నాయకుడు సుంకిరెడ్డి సాయివరుణ్ రెడ్డి,ఎంపీటీసీ పద్మమ్మ, కిష్టయ్య,తిరుమల్ రెడ్డి, రాజు, హనుమంతు,అడివయ్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న యూత్ కాంగ్రెస్ జోడో యాత్ర

నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో ఏఐసీసీ,పీసీసీ ఆదేశాలతో మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రతి బూత్ నుండి యువకులను కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని కల్పించే విధంగా చేపటినటువంటి యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామం యందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యువకుల సభ్యత్వాలను చేర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ మరియు యువజన కాంగ్రెస్ నియోజకవర్గం నాయకులు ఎర్రగడ్డ పల్లి జగన్, రామకృష్టారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సహకరించండి : కలెక్టర్

వనపర్తి : వచ్చే సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శంగా నిర్వహించేందుకు పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వనపర్తి జిల్లాలోని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎస్.ఎస్.ఆర్. 2023 షెడ్యూల్ ప్రాకారంగ ఎలక్టరోల్ సిద్ధం చేయడం జరిగిందని జూలై, 2023 ప్రామాణిక తేదీతో వచ్చే ఓటరు నమోదు దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులైన వారికి ఓటరు ఎపిక్ కార్డుకు పంపడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితా తప్పులు లేకుండా ఎలాంటి అపోహలు లేకుండా ఉండేందుకు జిల్లాస్థాయి, ఈ.ఆర్. ఒ స్థాయిలో పొలిటికల్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తొలగించిన ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పులు, ఇతరత్రా సలహాలు, సూచనలు ఇవ్వాలని తద్వారా తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించుకోవచ్చు అన్నారు. జనవరి 5 2022 నుండి జనవరి 5 2023 వరకు 11190 మందిని ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. ఇందులో మరణించిన వారు మరో ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిన వారు, ఒకే ఫోటో తో డబుల్ ఓటర్లుగా నమోదు అయినవారు ఉన్నారు. వీటన్నింటినీ క్షేత్రస్థాయిలో విచారణ చేసిన అనంతరమే పారదర్శకంగా తొలగించడం జరిగింది. ఒకే ఇంటి నేంబరుతో 6 అంతకన్నా ఎక్కువ ఓటర్లు నమోదు అయిన వారి ఇళ్లను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించడం జరుగుతుందని, విచారణ అనంతరం తగిన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి కీలక విషయాల్లో పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే సమాచారం ఇవ్వాలని సూచించారు. జూన్ 1 నుండి 20 రోజుల పాటు ఈ.వి.యం, వి.వి ప్యాట్, కంట్రోల్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకింగ్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని అందుకు పార్టీ ప్రతినిధులు తప్పకుండా హాజరు అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. వేణుగోపాల్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, సీపీఐ(ఎం) కార్యదర్శి జబ్బార్, బిజెపి పార్టీ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్, రామ్మోహన్, టిడిపి నుండి జమిల్, బి.ఎస్.పి నుండి చిరంజీవి ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

'రైతులను మిల్లర్లు దోచుకుంటున్నారు'



మహమ్మదాబాద్ : రైతులను మిల్లర్లు దోచుకుంటున్నారని మండల స్థాయి అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు ఆరోపించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. మహమ్మదాబాద్ మండల పరిధిలో జూలపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు సంబంధించి ఇబ్రహీంబాదద్ లో గల ఓ రైస్ మిల్ యజమాని క్వింటాలుకు 4 నుంచి6 కిలోలు తరుగుడు తీసి దోచుకుంటున్నాడని ఆరోపించారు. దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జిల్లాస్థాయి అధికారులు సదరు రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండిస్తే మధ్యవర్తులకి దోచి పెట్టాల్సిన పరిస్థితి ఉన్నది ఆరోపించారు. బస్తాకు నాలుగైదు కిలోల ధాన్యాన్ని దోపిడీ చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు ఏ రాములు, కమిటీ సభ్యులు రాజు, బాలయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే



మహమ్మదాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. రెండవ రోజు పల్లెబాటలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎల్కి చెరువు తండా,నంచర్ల, ముందలి తాండ,అన్నారెడ్డి పల్లి తండా,మహమ్మదాబాద్, చిన్నయ్య పల్లి, మంగంపేట తండా,షేక్ పల్లి తదితర గ్రామాలలో పల్లెబాటలో బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని పథకాలు తెలంగాణలో అమలవు తున్నాయన్నారు. గ్రామాలను మరింత అభివృద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి,మండల యువ నాయకుడు సుంకి రెడ్డి సాయి వరుణ్ రెడ్డి, సర్పంచులు నీలేష్,పార్వతమ్మ రాజేశ్వర్, మధులత, గీత,ఎంపీటీసీ పద్మమ్మ, టిఆర్ఎస్ నాయకులు గోపాల్ రెడ్డి,రామ్‌లాల్,తిరుమల్ రెడ్డి,అశోక్ గౌడ్,అశోక్ రెడ్డి,బబ్లు,తదితరులు పాల్గొన్నారు.

గంబుసియా ఫిష్ ఫ్రైడే డ్రై సందర్శిన..

పెబ్బేరు : పెబ్బేర్ మున్సిపల్ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంబుషియ ఫిష్ పాండ్‌ను సందర్శించి వాటిలోని చేపలు పెరుగుదలను వాటికి ఆహార ధాన్యాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిశంకర్ పరిశీలించారు.శుక్రవారం వనపర్తి జిల్లాలోని మండలాల్లో మదనాపురం, పెద్దమందడి, పెబ్బేరులో ఈ ఫిష్ పాండ్ లను ఏర్పాటు చేశారు., వచ్చే వర్షాకాలము లో ఎక్కడైతే నీళ్ల నిలువ ఉంటావో అక్కడ దోమలు గుడ్డు తినడానికి ఈ గంబుషియ చేపలను వదులుతామన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి, జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ జీ, హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, లక్ష్మి రెడ్డి, గంధము రాజు, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు చెన్నమ్మ, గోవిందమ్మ నరసింహ, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు

వనపర్తి రూరల్ : జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు ఈనెల 19 నుండి 27 వరకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తెలిపారు మొదటి రోజు శుక్రవారం 6 వార్డులలో 1,6,8,11,16,18 వార్డులలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వచ్చేది వర్షాకాలం కావడంతో పరిసరాలు డ్రైనేజీలు కాలువలు అన్ని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు.రోజుకు ఆరు వార్డుల చొప్పున ప్రతిరోజు వార్డు పరిసరాలు శుభ్రం చేయడం జరుగుతుందన్నారు.

సీఎం కప్ క్రికె టోర్నమెంట్‌కు క్రీడాకారులు తరలిరావాలి : కలెక్టర్

వనపర్తి : జిల్లాలో ప్రతిష్టాత్మంగా నిర్వహించనున్న సియం కప్ టోర్నమెంట్ కు మండల స్థాయిలో విజేతలైన క్రీడాకారులను సకాలంలో తీసుకురావలసిన బాధ్యత మండల స్పోర్ట్ కమిటీలదే అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లాలోని ఎంపీడీఓ లు, సెక్టోరియల్ ఎల్.ఎఫ్. యల్ లు, పి.ఈ.టి లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సలహాలు సూచనలు చేశారు. సి.యం కప్ మే, 22న ప్రారంభమై 24 న ముగుస్తాయన్నరు. మండల స్థాయిలో విజేతలను 22న ఉదయం 8 గంటలలోపు బలకిష్టయ్య క్రీడా ప్రాంగణానికి తీసుకురావాలని, అంతకు ముందు ఆదివారం వరకు క్రీడాకారుల పేర్లు, క్రీడా వివరాలు జిల్లా స్థాయిలో నమోదు చేయించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఎఫ్.ఒ నవీన్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా అధికారి సుధీర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, డిఈఒ గోవిందరాజులు కలెక్టర్ వెంట ఉన్నారు.

వెట్టికార్మిక నిర్మూలన చట్టాన్ని తూ.చ తప్పకుండా అమలు చేయాలి : కలెక్టర్



మహబూబ్ నగర్ : వెట్టికార్మిక నిర్మూలన చట్టాన్ని తూ.చ తప్పకుండా అమలు చేయాలని, ఒకప్పుడు వెట్టి కార్మిక వ్యవస్థ ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ అన్నారు .గతంలో హెూటల్లు ,ఇటుక బట్టీలు ,రైస్ మిల్లులు, పరిశ్రమలు తదితర ప్రాంతాలల్లో వెట్టి కార్మికులతో పాటు, బాల కార్మికులు ఎక్కువగా పని చేసేవారని ,వివిధ ప్రాంతాల నుండి అలాగే జిల్లా లోని కార్మికులు సైతం పనిచేసిన దాఖలాలు ఉన్నాయని ,అయితే ప్రభుత్వం వెట్టి కార్మిక నిర్మూలన ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కు తీసుకువచ్చిన కఠినమైన చట్టాలు, వాటి అమలు, జిల్లా స్థాయిలో వీటి నిర్మూలనకు విజిలెన్స్ కమిటీల ఏర్పాటు ,తదితర చర్యల వల్ల ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని అన్నారు.శుక్రవారం జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా- వెట్టి కార్మిక వ్యవస్థ "పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా వలస కార్మికుల పరిస్థితులను మనం చూసామని, అయితే అప్పుడు కూడా అక్కడక్కడ వెట్టి కార్మికుల సమస్య దృష్టికి వచ్చినప్పటికీ అంత పెద్దగా వెట్టి కార్మికులు బయటపడలేదన్నారు. ఇప్పటికి ఇంకా కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ వెట్టి కార్మికులు ఉన్న పరిస్థితులు నెలకొన్నట్లు తమ దృష్టికి వస్తున్నదని అలాంటివి లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా కార్మికులు ఎవరిని బలవంతంగా పనులు చేయించే పరిస్థితి జిల్లాలో ఉండకూడదని ,వెట్టి కార్మికులు లేని జిల్లాగా మహబూబ్ నగర్ తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను వెట్టి కార్మిక చట్టాలను, వాటిలో ఉన్న నిబంధనలను తూ.చా తప్పకుండా అమలు చేయాలని జిల్లా కార్మిక శాఖతోపాటు, విజిలెన్స్ కమిటీ, ఇతర సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, జిల్లా డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ చంద్రశేఖర్ గౌడ్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ ,సంక్షేమ శాఖ, డిఆర్డీఏ అధికారులతో, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు .

పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



- నేటి సమాజానికి సుందరయ్యలు కావాలి
- సుందరయ్య సేవలు మారువలేనివి
- కష్టజీవుల పాలనా రావాలి
- సీపీఐ(ఎం) , సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్య మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సందర్భంగ చిత్రపటానికి పూలమాల వేసి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెలి కురుమూర్తి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాంరెడ్డి, సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, జి రాజ్ కుమార్ ,వి. కురుమూర్తి ,మాణిక్యరావు పుష్పలత, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధగాలన్న పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : నేటి సమాజానికి సుందరయ్యలు కావాలనిసీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి ని బోయపల్లి గేట్లో నిర్వహించారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మహబూబ్‌నగర్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : మన దేశంలో కష్టజీవుల పాలన రావాలని సీఐటీయూ సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో భూత్పూర్ , అడ్డాకుల మండల కేంద్రాల్లో పచ్చలపల్లి సుందరయ్య 38వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీఐటీయూ జిల్లా నాయకులు ఆర్.రాంరెడ్డి , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి ,భూత్పూర్ మండలం నాయకులు మైబు,సంకలమద్ది నరసింహ, దేవుడు నరసింహ ,బాలనరసింహ, అడ్డాకల్ మండల నాయకులు బాలరాజు సుదర్శన్, కాసిం, ప్రసాద్, ప్రశాంత్,రాజేందర్,శ్రీకాంత్,దేవపుత్ర పాల్గొన్నారు.

జడ్చర్ల : పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి జడ్చర్ల సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కావాలి పరుశురాం, ఎండి మున్న నాగరాజు రాములు ,శ్రీనివాస్ ,ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : కార్మిక వర్గ పక్షపాతి పుచ్చల పల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) మండల కార్య దర్శి అంతటి కాశన్న అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎం) తాడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కావలి కాశన్న ,భీమయ్య ,రాముడు, లక్ష్మయ్య, చంద్రయ్య కృష్ణయ్య పాల్గొన్నారు

కొల్లాపూర్ : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ ,మండల కమిటీ సభ్యులు ఎండి సలీం, ఎం భాస్కర్ నాయక్ ,నాయకులు జల్లాపురం సురేందర్ ,రమేష్ ,రాముడు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




జడ్చర్లలో..



ప్రజాప్రస్థానంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సార్.. నమస్కారం నేను సాయి కిరణ్ ఇంటర్ బైపీసీలో 946 మార్కులు సాధించాను. మెడిసిన్ చేయాలని ఉంది. మా అమ్మ నాయన కడు పేదరికంతో ఉన్నారు. ఇప్పటివరకు నా చదువుకు అప్పులు చేసి చదివించారు. ఇక నేను పై చదువులు చదవాలంటే మీలాంటి పెద్దల సహాయం లేనిదే చదవలేను. అంటూ ఇంటర్ బైపీసీలో మండల్ టాపర్ గా వచ్చిన సాయి కిరణ్ తన ఆవేదన వ్యక్తం చేశారు. లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం సహాయం చేయండి అంటూ వేడుకున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి- బాబు నీవు ఎక్కడ కోచింగ్ తీసుకోవాలనుకున్నావు. ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత మంచి చెడులు ఆలోచన చేయారాదు. ముందే మంచి ఫలితాలు ఇస్తున్న కోచింగ్ సెంటర్లను పరిశీలించు. నీకు ఎక్కడ ఇష్టముంటే అక్కడ చదువు. నీకు ఆర్థిక సహాయం చేయడానికి నేను వెనకాడను అంటూ భరోసా ఇచ్చారు. మార్కెట్లో కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు... సార్ మేము 20 సంవత్సరాలుగా ఇక్కడ చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్నాం. ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు మాకు సహాయం చేయలేదు. వస్తున్నారు పోతున్నారు. మీరైనా వచ్చి ఎండ వాన కాలం నుండి రక్షించండి. గొడుగులు ఇచ్చేలా ఏర్పాటు చేయండి సారు అంటూ మొరపెట్టుకున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి... ఏమ్మా నేను మీకు ఎలాంటి హామీలు ఇవ్వను. మీ పేర్లు సైతం మాకు తెలియదు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా మీకు కావలసిన సహాయం అందిస్తాను. అదే మాకు పదివేలు. మీరు చల్లగా మా సమస్యల పట్ల ప్రేమగా అడిగిన మీరు రాజకీయాల్లో రాణించాలి అంటూ హెూటల్ యజమానులు దీవెనలు ఇచ్చారు. నాలుగు రోజులుగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రడ్డి తన మార్నింగ్ వాక్ లో కల్వకుర్తి పట్టణంలో కలియ తిరుగుతున్నాడు.మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తాను అంటూ హామీలు ఇస్తున్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేదు. ప్రజా సమస్యలు రాజకీయాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకున్న. వ్యక్తి వేరు ఒక వ్యవస్థ వేరు. అందుకే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో నిలబడి బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉండాలని రాజకీయాలను ఎంచుకున్నాను. విమర్శలు ఎన్ని వచ్చినా గతంలో నాయకుల మాదిరిగా కాకుండా పారదర్శకంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మీరు నాకు అండదండలు ఇస్తే మీ జీవితాలకు నేను భరోసా ఇస్తానని ప్రతి వ్యక్తికి ప్రతి కుటుంబానికి ప్రతి సంస్థకు ఆయన కలిసి హామీలు ఇస్తున్నారు.



నేటి ధర్నాకు తరలిరండి : వ్యాకాస

నవతెలంగాణ వనపర్తి : ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాకు ఉపాధి కూలీలంతా తరలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు నాయకులు పిలుపునిచ్చారు. వనపర్తి మండలం దత్తాయిపల్లి గ్రామ ఉపాధి పని ప్రదేశంలో వ్యవసాయ కూలీల సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకొని శుక్రవారం అక్కడే ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఉపాధి కూలీ సమస్యలపై, కొత్త గ్రామ పంచాయతీ గ్రామాలలో పనులు అమలుకై పనిచేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని ధర్నా ఉంటుందని వారికి వివరించారు. జిల్లాలోని ఉపాధి కూలీలు మరియు పనిచేస్తున్న సీనియర్ మెట్లు వందలాదిగా కదలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు ఈ సందర్భంగా కోరారు.

నేడు ఎమ్మెల్యే ఆల రాక

నవతెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా కొత్తకోట మండలం కనిమెట్ట జంగమాయపల్లి ఊక చెట్టు వాగు పై నిర్మాణంలో ఉన్న కనిమేట్ట పాత జంగమయ్య పల్లి బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే పరిశీలిస్తారని తెలిపారు. కనిమేట్ట గ్రామంలో మత్స్యకార సోదరులకు, నూతన మత్స్యకారుల సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తారు.అలాగే అక్కడే ఎస్సి కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన

వీపనగండ్ల : మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఏపీడి సుల్తాన్ పరిశీలించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో కూలీలు పనిచేసిన మాస్టర్ లో నమోదు చేయడం లేదని విషయం తెలుసుకునేందుకు టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిలకు సమాచారానికి పనుల దగ్గరికి రావాలని ఆదేశించారని తెలిపారు. వారు రాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఎందుకు రాలేదని సంజయ్స ఇవ్వాలని ఉన్నతాధికారులకు నివేదించడం జరిగిందన్నారు

ప్రభుత్వం పని చేసేదే పేద ప్రజల కోసం

నవ తెలంగాణ- కొత్తకోట

తెలంగాణ ప్రభుత్వం పనిచేసేదే పేద ప్రజల కోసమని, చిరుద్యోగులైన వీఆర్ఏల సమస్యలను మానవత్వంతో వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నదని జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తకోట చౌరస్తాలో వీఆర్ఏ లు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 వేల మంది ఉన్న వీఆర్ఏ లలో ముందుగా మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ ప్రకారం అర్హులై దరఖాస్తు చేసుకున్న వారి వారసుల వివరాలు, వారి విద్యార్హతలు సేకరించాలని సీఎం అధికారులకు అదేశించడాని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొండారెడ్డి, నాయకులు హన్మంత్ యాదవ్, సుభాష్, సత్యం యాదవ్, రమేష్,వీఆర్ఏ లు బాలకృష్ణ, రమేష్, అలివేలమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్ నందు ఆత్మకూరు మేదరి సంఘం ఆధ్వర్యంలో కుల వృత్తిని గుర్తించి మేదరి కులస్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్న మనసున్న మారాజు కుల వృత్తుల బాధలను తెలిసిన నాయకుడు చంద్రశేఖర రావు. ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌరవాధ్యక్షులు కొండయ్య, కృష్ణయ్య, శ్రీనివాసులు, పెంటయ్య ,వెంకటేష్, కర్నూల్ శీను ,మెకానిక్స్ మహేష్, నాగరాజు ,వినోద్, బండి మహేష్, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో ఉపాధి పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కొత్త గ్రామ పంచాయతీలలో సీనియర్ మేటీ లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఎంత ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ కు వినతి పత్రము తెలంగాణ వ్యవసాయ సంఘము ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ మాట్లాడుతూ.. కూలీ పనులు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలు రాక కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. పని ప్రదేశంలో టెంట్ సౌకర్యం పారా, త ట్ట,బుట్ట ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లాంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అమరచింత మండల పరిధిలోని కృష్ణంపల్లి, ధర్మపురం, చంద్రప్ప తాండ, చింత రెడ్డి పల్లి,నగల్ కద్మూర్, సీనియర్ మెట్లకు, ఫీల్డ్ అసస్టెంట్లు గా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామంలో 20 పనులు కంటే ఎక్కువ పనులు చేయారదన్న నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో కేవిపియేస్ జిల్లా ఉపధ్యక్షుడు శ్యామ్ సుందర్,బాలస్వామి,వైఎస్. రమేష్,కుక్కలు కృష్ణయ్య, పాల్గొన్నారు

విశ్వబ్రాహ్మణులకు ఆర్థిక సాయం అభినందనీయం

నవతెలంగాణ వనపర్తి

చేతివృత్తులు చేసుకొనే విశ్వబ్రాహ్మణులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు కేబినెట్ ఆమోదం పొందడం అభినందనీయమని, ఆర్థిక సాయంతో లక్షల కుటుంబాలు బాగుపడతాయని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి అన్నారు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో కష్టాల్లో ఉన్న విశ్వబ్రాహ్మణ జాతిని గుర్తించడం పట్ల గురువారం ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణుల సంఘం సమావేశంలో సీఎం కేసీఆర్ కు మంత్రి వర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. విశ్వబ్రాహ్మణ జాతిలో గ్రామాలలో నివసించే వారికి పనులు లేక నివసించడానికి ఇల్లు లేక పట్టణాలలో పనులు లేక కార్పొరేట్ సంస్థలను ఎదిరించే స్తోమత లేకపెట్టుబడులు పెట్ట లేని పరిస్థితిలో విశ్వబ్రాహ్మణులు ఉన్నారని గుర్తు చేశారు. నిరుపేదలైన చేతి వృత్తి చేసే విశ్వబ్రాహ్మణుల అందరికీ లక్ష రూపాయల రుణాలు ఇచ్చి, ఇల్లు లేని నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం టౌన్ అధ్యక్షులు పి వెంకటాచారి మురళీధర్ ఆచారి గంగాధర్ ఆచారిసత్యనారాయణ చారి మాధవాచారి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా నియమించిన తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ను పదవీ రావడానికి కృషి చేసిన శాసనమండలి డిప్యూటీ వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ను వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నేతృత్వంలో వనపర్తి జిల్లా ముదిరాజ్ మత్స్యకార సంఘం నాయకులు హైదరాబాద్ లోని శాసన మండలి కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు గుండ్లపల్లి శీను అల్లుడు జగన్ వనపర్తి నాయకులు పుట్ట బాలరాజ్ ,బుల్లెదుల బాలరాజు ,సందరంగస్వామి, ఉందేకోటి నాగేంద్రం, బీచ్‌పల్లి కృష్ణ,గోనెల శీను, రామచంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి నీ చాటండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ ఏర్పడి తొమ్మిదో సంవత్సరం నుండి పదవ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న దృష్ట్యా జనవరి 2 నుండి 22 వరకు జిల్లాలో రోజుకు ఒక్కో కార్యక్రమంలో 22 వరకు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు మన గ్రామం మండలం జిల్లా రాష్ట్రం ఏ విధంగా ఉందో అందరికీ తెలిసిందేనని ఆనాడు బీటలు వారిన పంట పొలాలు నెరెలిచ్చిన చెరువులు రైతుల ఆత్మహత్యలు కరెంటు కష్టాలు రాత్రింబవళ్ల కరెంటు కొరకై పడికాపులు కరెంటు కావాలని అడిగినందుకు కాల్పులు ఇవన్నీ మన ముందు కనబడినవేనని ఆ కష్టాల నుండి నేడు పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రతి గ్రామం ప్రతి ఊరు మండలం జిల్లా రాష్ట్రం పంటలతో సస్యశ్యామలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎల్ఐసి కృష్ణ, రహీం, పాకనాటి, కృష్ణ పాల్గొన్నారు.

వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వివిధ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ సంబంధించి ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు దాదాపు 144 ఎకరాలలో నష్టం జరిగినట్లు అంచరవేసినట్లు సంబదిత అధికారులు తెలిపారు. . ఆత్మకూరు మండలంలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం అయినది. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమం ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు నిర్దేశించడం అయినది. నీటిపారుదల శాఖ పనులు జూలై 15 వరకు పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కోటేశ్వర్, జడ్పీటీసీ శివరంజని, పిఏ.సిఏస్. అధ్యక్షులు రేచింతల లక్ష్మీకాంత్ రెడ్డి, తహసీల్దార్ సింధుజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలను వైభవంగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

మే 22 నుండి వనపర్తి జిల్లాలో ప్రారంభం కానున్న సి.యం కప్ జిల్లా స్థాయి క్రీడలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై 24వ తేదీన బుధవారం సాయంత్రం జరుగనున్న ముగింపు వేడుకలను జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో వైభంగా నిర్వహించేందుకు శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సి.యం కప్ మండల స్థాయిలో మే, 15 నుండి 17 వరకు నిర్వహించడం జరిగిందని, మండల స్థాయిలో గెలుపొందిన వారికి మే, 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు



వనపర్తి పట్టణంలోని బాలకిష్టయ్య క్రీడా మైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఓవరాల్ ఇంఛార్జి గా జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా అధికారి సుధీర్ రెడ్డిని నియమించడం జరిగిందన్నారు. ఫుట్ బాల్, వాలి బాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు జిల్లాస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి క్రీడలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు క్రీడాకారులకు ప్రత్యేక దుస్తులతో పాటు వారని మండలాల నుండి సురక్షితంగా తరలించడానికి మండల అభివృద్ధి అధికారులకు బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. క్రీడాకారులకు నాణ్యమైన క్రీడా ప్రాంగణం ఏర్పాటు తో పాటు మంచినీరు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని ఆదేశించారు. షామియానా, డయాస్, నాణ్యమైన మైక్ సిస్టం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నిర్వహణ కొరకు స్టేజ్ కమిటీ, గ్రౌండ్ కమిటీ, వాటర్ కమిటీ, ఫుడ్ కమిటీ లు ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీఓ లు,ఎం. ఈ. ఓ లు ప్రారంభోత్సవ, ముగింపు వేడుకల్లో తప్పకుండా హాజరు కావాలని.ఆదేశించారు. ఏర్పాట్లు అన్ని ఆదివారం సాయంత్రం లోపు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా అధికారి సుధీర్ రెడ్డి, డీఈఓ గోవిందరాజులు, డి.ఎస్పీ నాసిర్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి యాదగిరి, జిల్లా వైద్య అధికారి రవిశంకర్, సివిల్ సప్లై అధికారి కొండల్ రావు, ఎలక్షన్ సూపరిండెంట్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను రానివ్వద్దు : కలెక్టర్

వనపర్తి పట్టణంలో తాగు నీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి ఆలస్యంగా జిల్లాలో తాగునీటి సమస్యపై మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ కమిషనర్ మిషన్ భగీరథ అధికారులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గుంపుగట్టు దగ్గర మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు ఆలస్యం అవుతున్నందున ప్రజలకు తాగునీటి ఇబ్బందులను తీర్చడానికి, తక్షణ అవసరాలకు గుంపుగట్టు బైపాస్ ద్వారా రోజుకు 6 యం.ఎల్.డి ల తాగునీటిని పట్టణానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ కమిషనర్ జయసింహ రెడ్డి, మిషన్ భగీరథ డి. ఈ. మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారి, మున్సిపల్ డి. ఈ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి శుక్రవారం వాటరింగ్ డే పాటించాలి : కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి : ప్రతి శుక్రవారం వాటరింగ్ డే పాటించి మొక్కలకు విధిగా నీరు పోయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం వాటరింగ్ డే సందర్భంగా సమీకృత్వ కార్యాలయంలోని కలెక్టర్ డి.ఎఫ్.ఓ నవీన్ రెడ్డి తో కలిసి మొక్కలకు నీరు పోశారు. జిల్లాలో తెలంగాణకు హరిత హారంలో భాగంగా జిల్లాలో ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో మొక్కలు నాటడం జరిగిందని వాటిని క్రమం తప్పకుండా నీళ్ళు పోసి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. చెట్లను పెంచడంలో ఒకరికొకరు స్ఫూర్తి వంతంగా ఉండాలని తెలియజేశారు.

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం



- పుచ్చలపల్లి సుందరయ్య గారి ఆశయాలను కొనసాగిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి. జబ్బార్



నవతెలంగాణ -వనపర్తి

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కార్యదర్శి ఎం.డి. జబ్బార్ పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో పదవులపై ఆశ తప్ప ప్రజల సంక్షేమం కోసం ఆలోచనేలేదు అన్నారు. సుందరయ్య సమసమాజం నిర్మాణం కావాలి అంటే కమ్యునిజం తప్ప మరో మార్గం లేదని ఆనాడే తేల్చి చెప్పారని గుర్తు చేశారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధికోసం సుందరయ్య ఎనలేని కృషి చేశారన్నారు. సమాజం కోసం పిల్లలను కంటే స్వార్థం పెరుగుతుందని సుం దరయ్య దంపతులు పిల్లలను కూడా వద్దను కున్నారన్నారు. సుందరయ్య భాగానికి వచ్చిన 40 ఎకరాల భూమి దళితులకు, గిరిజనులకు పంచిపెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి దేవేందర్, పార్టీ సభ్యులు రాజశేఖర్, మహేష్, బాబు, సాయిలీల, వెంకటరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి నిర్వహించారు.సుందరయ్య చిత్ర పటానికి సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి .కురుమయ్య,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, సీపీఎం పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ప్రజా పోరాటాల నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ నాయకులు జి మదన్, జి బాలరాజు, ఎం రాములు, జి రాబర్ట్, సుక్క పెంటయ్య ,జి కురుమయ్య ,విజయకుమార్, ఏం మన్యం ,తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : నిరంతరం ప్రజల మేలు కోరుకున్న పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కొత్తకోట మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కే వెంకటయ్య, సిఐటియు మండల నాయకులు రాముడు యాదవ్, మల్లేష్ యాదవ్, నాయకులు విజయ్, శ్రీనివాస్, చెన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్ : దక్షిణ భారతదేశం నిర్మత పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య38 వర్ధంతి పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటాని పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వనపర్తి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యా నాయక్, గ్రామ సర్పంచ్ శాంతమ్మ , సిపిఎం గ్రామ కార్యదర్శి బాబు నాయక్ సింగల్ విండో డైరెక్టర్ బిలియన్ నాయక్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు చిట్టెమ్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా వనపర్తి మండలం అంజనగిరి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘన నివాళులు అర్పించి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1936వ సంవత్సరంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాన్ని వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాట వేదికగా ఈ సంఘాన్ని ఏర్పరిచిన మొట్టమొదటి వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని గుర్తు చేశారు.వనపర్తి కేంద్రంలో మే 20వ తేదీన నిర్వహించ ధర్నాకు ఉపాధి కూలీలు వందలాదిగా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ పద్మమ్మ వెంకటస్వామి బి రాజు మన్యం తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, గోపాల్ దీన్నెసంగి నేనిపల్లి,, బొల్లారం గ్రామాలలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు.







వడదెబ్బతో వ్యక్తి మృతి

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో వడదెబ్బకు మృతి చెందిన ఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామ సర్పంచ్ మహిమూద చెప్పిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తెలుగు చింతలన్న(55) తండ్రి చిన్న బాలప్ప బుధవారం ఉపాధి కూలీలో భాగంగా చెట్లకు నీళ్ల పట్టి వచ్చినట్లు, ఆ తర్వాత కొద్దిసేపు తర్వాత కళ్ళు తిరుగుతున్నాయని ఇంట్లో పడుకొని ఆకస్మాత్తుగా మరణించినట్లు పేర్కొన్నారు.

రెండు వాహనాలు ఢీ : ఒకరు మృతి

నవతెలంగాణ- పానగల్

రెండు వాహనాలు ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలై ఘటన వనపర్తి జిల్లా పాన్గల్ మండలం గుబులాపురం స్టేజి దగ్గర శుక్రవారం చోటుచెసుకున్నది.ఎస్సై నాగన్న తెలిపిన ప్రకారం పాన్‌గల్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన హనుమంతు నాయక్ (50).వనపర్తి నుండి కిష్టాపూర్ సొంతం గ్రామానికి వస్తుండగా గుబులాపురం స్టేజ్ దగ్గర బుదురుగూడెం గ్రామం చెందిన వెంకటేష్ గ్రామం నుండి వనపర్తికి వాహనంపై వెళుతుండగా గుబులాపూర్ స్టేజ్ దగ్గర రెండు వాహనాలు ఢీకొని హనుమంతు నాయక్ అక్కడికి ఢీకొట్టాయ్యాయి. ఒక్కరు అక్కడే మృతిచెందారు. గాయమైన వెంకటేష్ కు తీవ్ర గాయం కావడంతో వనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు మృతుని కుమారుడు రవి పానగల్పోలీస్ స్టేషన్లకు జరిగిన సంఘటన పైన ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్ల ఎస్సై నాగన్న తెలిపారు

బావిలో పడి మహిళ మృతి

నవతెలంగాణ వీపనగండ్ల

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి చెందిన సంఘటన ఉమ్మడి వీపనగండ్ల మండల పరిధిలోని వెలగొండలో శుక్రవారం చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి మండల పరిధిలోని వెలగొండ గ్రామానికి చెందిన లావణ్య మహిళ వీపనగండ్ల సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి టెంపుల్ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో సాయంత్రం తాగునీరు తెచ్చుకునేందుకు వెళ్లింది. కాలుజారి ప్రమాదవశాత్తు బావిలో పడింది. మృతురాలి కి భర్త ఇద్దరు కుమారులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

రేవల్లి : బండరాయిపాకుల గ్రామానికి చెందిన మిద్దె రాజు రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సాహయాన్ని అందజేశారు. ఏదుట్ల గ్రామం జయపాల్ రెడ్డి, గోపాల్ పేట మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కుమార యాదగిరి వాల్మీకి, ఏదుట్ల దేవని విష్ణువర్ధన్ మరియు బండరాయిపాకుల గ్రామ సర్పంచ్ నారాయణ యాదవ్, ఉప సర్పంచ్ కిరణ్ ,మాజీ సర్పంచ్ సలేశ్వరం, రాములు ఉన్నారు.

మిశ్రమ పంటల సాగుపై అవగాహన



రేవల్లి : నాగపూర్ గ్రామంలో వానకాలం పంటల సాగు మరియు మిశ్రమ పంటల సాగుపై రైతులకు అవగాహనపై అగ్రికల్చర్ అనిల్ కుమార్ కల్పించారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న ప్రతి, కందులు, కూరగాయలు మరియు పామాయిల్ మొదలగు పంటలను రైతులు సాగు చేయాలన్నారు. . రైతులు వానాకాలం వరి జూన్ లో నారు పోసుకొని ఆగస్టు మొదటివారంలోగా నాట్లు వేసుకోవాలని సూచించారు. అలాగే యాసంగిలో నవంబర్ నెలలో నారు పోసుకొని డిసెంబర్ ఆఖరు వరకి నాట్లు పూర్తి చేసుకున్నట్లయితే అకాల వర్షాల నుండి మరియు తెగుళ్ల నుండి పంటను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ శ్రీశైలం, రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ ప్రతాప్ రెడ్డి,మండల రైతు బందు కోఆర్డినేటర్ నారాయణరెడ్డి,ఏఈఓ శిల్ప రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి

వనపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేపట్టిన ఐకెపి వివో ఏలు మండల కేంద్రం లోని మండల మహిళా సమాఖ్య కార్యాల యం నుంచి శుక్రవారం ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ 33 రోజులుగా ఐకెపి వివోఏలు నిరవధిక సమ్మె చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఐకెపి వివో ఏ లకు నెలకు ఇస్తున్న 3900 జీతం వారి కుటుంబ జీవితానికి ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. ఐకెపి వివో లు చేస్తున్న న్యాయ సమ్మతమైన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి.వెంకటయ్య,జిల్లా కార్యదర్శి ఈశ్వరమ్మ, కోశాదికారి దేవేందర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతన 14 మండలాల అధ్యక్షులు అలివేల, రాములు, నరసింహ, రవి, అంజనే యులు, రంగన్న, సత్యనారాయణ, రాజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై కఠిన చర్యలు తప్పవని హోం మంత్రి మహమూద్ అలీ, డిజిపి అంజనీ కుమార్ అన్నారు. హోం మంత్రి మహమూద్ అలీ, డిజిపి అంజనీ కుమార్, తెలంగాణ సచివాలయం నుండి అన్ని జిల్లాలలో ఎస్పీలతో దృశ్య మాధ్యమ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రక్షణ వ్యవస్థ పై చర్చించారు. అనంతరం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ నసిరకం విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రైతు దేశానికి వెన్నెముకని నకిలీ విత్తనాలు సరఫరా, నకిలీ విత్తనాల సరఫరా, నాసిరకం ఎరువులు కొనుగోలు మరియు విక్రయాలపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు అమె తెలిపారు. జిల్లాలో పోలీసుశాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న వాటికి బిల్లులు జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని వారి ద్వారా మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. అలాగే నకిలీ విత్తన,ఎరువుల దుఖానాలపై దాడులు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లాలో నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.వనపర్తి జిల్లాలో ఇప్పటికే గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన 13 మంది ని బాండోవర్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అక్రమంగా మద్యం రవాణా జరగకుండా వాహన తనిఖీలు ముమ్మరంగా చేయాలని జిల్లా ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశామని ఆమె తెలిపారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



వంగూరు : రెండు నెలల పాటు వీఆర్ఏలు నానా ఇబ్బందులు ఎదుర్కొని సమ్మెలు రాస్తారోకోలు ధర్నాలు నిర్వహించగా కేసీఆర్ తమపై దృష్టి కేంద్రీకరించి వీఆర్ఏలు గ్రామాలకు పట్టుగొమ్మలని రెగ్యులరైజ్ చేయడం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీఇవ్వడంతో శుక్రవారం మండల కేంద్రంలో 27 గ్రామ పం చాయతీలకు సంబంధించిన వీఆర్ఏలు కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వీఆర్ ఏల సంఘం అధ్యక్షుడు సిద్దయ్య మాట్లాడుతూ.. రెండు నెలల తర్వాత వీఆర్ ఏలపై దృష్టి కేంద్రీకరించి పే స్కేల్ పెంచడం చాలా సంతోషకరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్, గెలవయ్య, శ్రీను, లక్ష్మయ్య, జంగ య్య, బాలయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : రాష్ట్రంలోని 23వేల వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తు వివిధ శాఖలలో వారి విద్య అర్హతలను బట్టి సర్దుబాటు చేయాలని సీఎం కేసీ ఆర్, రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎస్ శాంతి కుమారిలకు ఆదేశాలు ఇవ్వడంపై వీఆర్ఏ జేఏసీ హర్షం వ్యక్తం చేశారు. మండ లంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల చైర్మన్లు పరమేష్, శోభారాణి, సాజిద్, బుద్దుల ఆంజనేయులు, నిరంజన్, శాంతయ్య శ్రీను తవిటి ఆంజనే యులు, రాంగోపాల్, వెంకటేష్, హన్మంత్, మహేష్, మోర్రచిట్టయ్య, రాములు, కవిత, ఉమా, అనిత, వెంకటయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి చేయడమే లక్ష్యం

వంగూరు: కేసీఆర్ పాలనలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామ హే శ్వర లిఫ్ట్ పేస్‌వన్ టు కింద 15వందల 36 కోట్లతో సాగునీరు అందించడంకోసం ప్రణాళికలు సిద్ధం చేయడంతో శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని అన్నారు. ఇకముందు మండలంతోపాటు నియోజకవర్గ సస్యశ్యామలంగా తయారవుతుందని వారు సూచించారు. రానున్న రోజులలో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గణేష్ రావు, జిల్లా కో- ఆప్షన్ సభ్యులు హమీద్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అంజి, లాలు యాదవ్, హరినాథ్, రాజారంగారావు, ఎల్లాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పుల్లయ్య, రమేష్, దామోదర్, నిరంజన్, తిరుపతయ్య పాల్గొన్నారు.

బల్మూరు: మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎంకేసీఆర్, గువ్వల బాలరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బల్మూర్ మండల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన ఎమ్మెల్యే బాలరాజుకు మండల ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు. క్షీరాభిషేకం చేసినవారిలో జెడ్పీటీసీ లక్ష్మీవెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య యాదవ్, మండల అధ్యక్షుడు తిరుపతయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శివశంకర్, మండల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ మండల కమిటీ, మండల కేంద్రంలో ఉన్న సర్పంచులు ఉన్నారు.

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

- డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ -అచ్చంపేట

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం లింగాల మండలం చేన్నంపల్లి గ్రామానికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో పద్మానపల్లి గ్రామ ఉపాధిహామీ కూలీలతో వంశీకృష్ణ మాట్లాడారు.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నెల రోజుల నుంచి ఉపాధి హామీ పనులు చేస్తున్న మాకు డబ్బులు రావడం లేదని కూలీలకు వెంటనే పెండింగ్లో ఉన్న కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉపాధిహామీ పథకంలో నమోదు చేసుకున్న రైతు కూలీలకు రూ. 12వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతులను ఆదుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్త నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌నాయక్, అధ్యక్షురాలు విజయలక్ష్మి, టౌన్ ప్రెసిడెంట్ పూజారి వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, ఎస్టీ సెల్ వెంకటేష్, స్థానిక నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

కొల్లాపూర్: కూలీలకు సౌకర్యాలు కల్పించాలని వ్య.కా.స ఎం భాస్కర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కొనసాగుతున్నాయని కూలీలకు ఎక్కడ టెంట్లోగాని, మంచినీళ్ల గాని ఇతర సౌకర్యాలు కల్పించకుండా పనులు చేయిస్తున్నారని అన్నారు. గత నెలరోజుల నుంచి ఉపాధిహామీ పనులు చేస్తున్న తమకు డబ్బులు రావడం లేదని కూలీలకు వెంటనే పెండింగ్లో ఉన్న కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడలా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కురుమయ్య, రాజు, ఎల్లయ్య, కృష్ణ, రాంబాబు, అలివేల, పిచ్చమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వంగూరు: మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శివశంకర్, బొడ్డుపల్లి బాల సాయమ్మ మృతిచెందారు. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య శుక్రవారం బాధిత కుటుంబానికి పరామర్శించారు. అనంతరం ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

కందనూలు: పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామ పంచాయతీల్లో జూన్ 4 వరకు మిషన్‌లైఫ్ కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతు ల్యాన్ని కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని, గ్రామాల్లో ఆ విధమైన అవగాహనను డీఆర్డీఏ ఆధ్వర్యంలో మిషన్ లైఫ్‌లో నిర్వహించే కార్యక్రమాలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని అధికారులను ఆయన కోరారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే పర్యటన

నవతెలంగాణ- కల్వకుర్తి

గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎంగంపల్లిలో శుక్రవారం ఆయన పర్యటించా రు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనేక సమస్యలతో నేటికీ సతమతమవుతున్నారని, మౌళిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజక వర్గంలో వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

ప్రాజెక్టుల అనుమతి పత్రాలను బహిర్గతం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీకృష్ణ

నవతెలంగాణ- కందనూలు:

మంత్రిహరీష్‌రావు ప్రకటించిన లక్ష్మీ చెన్నకేశవ ప్రాజెక్టు మరియు ఉమామహేశ్వర ప్రాజెక్టు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపినట్లు ప్రకటించాలని ప్రాజెక్టు నిర్మాణాలకు కావా ల్సిన డీపీఆర్ అటవీ శాఖ అనుమతులు పర్యావరణ శాఖ అనుమతులు నిధుల కేటాయింపు నీటి లభ్యత భూసేకరణపై అనుమతులను బహిర్గతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మంత్రి హరీష్‌రావు సీఎం కేసీఆర్‌ను ప్రజలను మో సం చేసేందుకే మరోసారి ప్రాజెక్టుల అనుమతి పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శిం చారు. తాను కోరిన అనుమతి పత్రాలను బహిర్గతం చేస్తే పార్టీలకు అతీతంగా సీఎం చిత్రప టానికి పాలాభిషేకం చేస్తామన్నారు. మరోసారి నియోజకవర్గ ప్రజలను మోసం చేసేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించి చైతన్యం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాముయాదవ్, నాయకులు రంగినేని, జగదీశ్వర్, నిరంజన్, మైనార్టీ సెల్‌జిల్లా అధ్యక్షుడు హబీబ్, యువజన కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షుడు రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ రైస్ అందించడంలో జాప్యం తగదు: అదనపు కలెక్టర్

నవతెలంగాణ- అచ్చంపేట /ఉప్పునుంతల

సీఎంఆర్ రైస్ అందించడంలో జాప్యం తగదని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ ఆదేశించారు. శుక్రవారం ఉప్పునుంతల మండలం ఉప్పరపల్లి గ్రామం వద్ద ఉన్న ఏఎంఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ పారబాయిల్డ్ రైస్‌మిల్‌ను అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ సందర్శించి పరిశీలించారు. మిల్లులో ఉన్న ధాన్యాన్ని లెక్కించి నివేదికలను ఆయన పరిశీలించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణలో జాప్యం జరగకుండా చూడాలని కోరారు. మిల్లులో ఉన్న ధాన్యంపై పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతిరోజు 1 ఏసీ కేలు సీఎంఆర్ రైస్‌ని అందించాలన్నారు. బియ్యం సకాలంలో అందించడం, రైతుల నుంచి ధాన్యం సేకరణలో జాప్యం జరిగితే చర్యలను తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. మిల్లర్లతో ఏవైనా సమస్య లు వస్తున్నాయని రైతులతో అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు ధాన్యం సేకరణలో ఇబ్బందులకు గురి చేస్తే సమాచారం అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయనతోపాటు జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.



సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దాం



కందనూలులో..



కొల్లాపూర్‌లో..

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్

నవ తెలంగాణ -కందనూలు

దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ప్రజా పోరాటాల నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో సుందరయ్య 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం పేదప్రజల విముక్తికోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించిన నాయకుడని అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా శాసనసభ్యులుగా ఉన్న ఎప్పుడు తన స్వార్థ ప్రయో జనాలకు పని చేయలేదని ప్రజా సమస్యలే పరమావధిగా అనుకొని ఉద్యమించిన నాయకుడు అని అన్నారు. ప్రజాసమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించినప్పుడే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, మోహన్, మండల కార్యదర్శి అశోక్, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. పుచ్చల పల్లి సుందరయ్య బడుగుబలహీనవర్గాలకోసం సామాజిక అసమానతలు లేకుండా జీవించాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, వీవో ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, నర్సింహ, లక్ష్మి, అమీన్, వెంకటయ్య, అలివేల, గౌరమ్మ, రామ్, బద్రి అర్జునయ్య, మండలాల వీవోఏలు పాల్గొన్నారు.

బల్మూరు: మండల పరిధిలోని నరసాయపల్లిలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీపీఎం జెండా ఆవిష్కరణ నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం గ్రామ సర్పంచ్ లావుడ్య దేశనాయక్ దిమ్మె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య బడుగుబలహీనవర్గాలకోసం సామాజిక అసమానతలు లేకుండా జీవించాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య వారికున్న సొంత భూమిని పేదలకు పంచిన మహోన్నత గొప్ప నాయకుడు సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీ రామ్‌నాయక్, నాయకులు లక్ష్మణ్, రాయుడు, బాలు, శంకర్, భాస్కర్, లక్ష్మి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారతానికి అందించిన వారసత్వాన్ని కొనసాగిస్తామని సీపీఎం సీనియర్ నాయకుడు చిలుక బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మండలకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ విస్తరణకు ఎంతో కృషి చేశాడని అన్నారు. నేటి పాలకులు తమ స్వాలాభం కోసం రాజకీయాలకు వస్తున్నారని సుందరయ్య పీడీత ప్రజల విముక్తి కోసం పనిచేశారని అన్నారు. సుందరయ్య ఆశయ సాధనకోసం వారసత్వని కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్‌లక్ష్మణ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్, సీపీఎం నాయకులు విజయగౌడ్, ఉసెన్, తుమ్మ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎల్. దేశ్యనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు.. సుందరయ్య జీవితమంతా కూడా ఈ దేశంలో ఉన్నటువంటి బలహీన వర్గాల ప్రజలకు ఆకలి బాధలను కష్టాలను తీర్చాలని నిరంతరం తాపత్రయ పడినటువంటి గొప్ప నాయకుడని కొని యాడారు. సీపీఎం సీనియర్ నాయకులు చంద్రయ్య, మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, కార్మికులు పార్వతమ్మ, బుషీర, మున్సిపల్ కార్మికులు కృష్ణమ్మ, సాయిలు, గంగయ్య, బాలమ్మ, లక్ష్మమ్మ, జ్యోతి, పార్వతమ్మ, వరలక్ష్మి, రాజేశ్వరి, రజిత పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శమని ఎంప్లాయిస్ వాయిస్ మాసపత్రిక ఎడిటర్ కే వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవనంలో సుందరయ్య వర్ధంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుషరాములు, అధ్యయన కమిటీ జిల్లా కన్వీనర్ ఏపీ మల్లయ్య యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, వెంకటేశ్వర్లు, నెహ్రూ ప్రసాద్, శ్రీనివాసులు, నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. పుచ్చలపల్లి సుందరయ్య బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం సామాజిక అస మానతలు లేకుండా జీవించాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టిన నాయకుడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ జిల్లా కో-శాధికారి చిట్టెమ్మ, మండల అధ్యక్షుడు కే వెంకటస్వామి, మురళి, చెన్నమ్మ శ్రీనివాసులు, చెన్నమ్మ, ఈశ్వర్, లక్ష్మి, శివలీల పాల్గొన్నారు.



తెలకపల్లిలో..



అచ్చంపేటలో..



కల్వకుర్తి టౌన్‌లో..



బల్మూరులో..



పెంట్లవెల్లిలో..

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ

బల్మూరు: ఐకేపీ, వీవోఏలు చేపట్టిన రిలే దీక్షలు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుదట జరుగుతున్న రిలే దీక్షలో ఆయన పాల్గొని మద్దతు ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీవోఏలు చేపట్టిన రిలే దీక్షలు న్యాయమైనవని ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించి రిలే దీక్షలను విరమింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కదిర్, లింగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ పాల్గొన్నారు

వంగూరు: మండల కేంద్రంలో వీవోఏలు చేస్తున్న సమ్మెలో భాగంగా ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల జంగయ్య మాట్లాడుతూ.. 33రోజులైనా ప్రభుత్వానికి కొంచెం తమ మీద దయ లేకుండా పోయిందన్నారు. ఐకేపీ, వీవో ఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని, రూ. 10 లక్షల సాధరణ బీమా ఆరోగ్య, బీమా సౌకర్యం కల్పించాన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్య దర్శి బండపల్లి రామస్వామి ఉపాధ్యక్షురాలు సువర్ణ, రాజేందర్, సహాయ కార్యదర్శి లక్ష్మీ, సభ్యులు విష్ణు, లక్ష్మమ్మ భాస్కర్, వీరయ్య, సైదులు, జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఐకేపీ, వీవోఏల సమస్యల పరిష్కరించాలని కోరుతూ.. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఎదుదట ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో హనుమనా యక్‌కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ, మాధవి, పెంట్లవెల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, వసంత, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, సరస్వతి, నరసింహ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన సమ్మె దీక్షలు శుక్రవారం 33వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వివో ఏ లు ఆర్థికంగా, సామాజికంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: ఐకేపీ, వీవోఏల సమ్మెలో భాగంగా బతుకమ్మలతో శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ.. ప్ర భుత్వం ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శిం చారు. ఐకేపీ, వీవోఏలు 33రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పరిష్కారం చేయకుండా వివిధ ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, కో-శాధికార అశోక్, సుమతి మల్లేష్, అంజి, వెంకటస్వామి పాల్గొన్నారు.

వెల్దండ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐజేపీలో వీలేజ్ బుక్ కిపర్స్‌గా పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం బతుకమ్మలు ఏర్పాటుచేసి తమ వినూతన్న రీతిలో నిరసన తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన టెంట్ వద్ద దీక్షలు చేపట్టి బతుకమ్మలాడి నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల వీబీకేలు పాల్గొన్నారు.

ప్రాజెక్టులతో అచ్చంపేట సస్యశ్యామలం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నవ తెలంగాణ- అచ్చంపేట

ఉమామహేశ్వర, చెన్నకేశవ, మద్దిమడుగు అంజన్న సాగునీటి ప్రాజెక్టులతో అచ్చంపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారనుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించారు. ఉమామహేశ్వర ఫేజ్-1, ఫేజ్ -2 ప్రాజెక్టుల నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాలరాజు చిత్రపటాలకు ఈ ప్రాంత రైతులు, ప్రజలు, నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే తెలంగాణ తల్లివిగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అచ్చంపేట ప్రాంత ప్రజలు బీడు భూములతో కాకుండా పచ్చని పంటపొలాలతో రైతులను సంతోష పెట్టేందుకు సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రాంతానికి సాగు నీటిప్రాజెక్టులు నిర్మించి రైతన్నల పాదాలు కడుగుతామని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం సాగునీటి రంగంలో అగ్రగామిగా నిలిపి, ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీరుస్తామని పేర్కొ న్నారు. ఉమామహేశ్వర ఎత్తి పోతల పథకానికి రూ. 1534 కోట్లతో నిర్మించి 57,200 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఫేజ్ -2 లో అమ్రాబాద్ మండలం మన్ననూరు సమీపంలో చెన్నకేశవ రిజర్వాయర్ నీ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే సీఎం కేసీ ఆర్‌తో శంకుస్థాపన పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి, రంగాపూర్ నిరంజన్ షావలి దర్గా, ఉమామ హేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఎంపీపీ శ్రీమతి శాంతాభాయి లోక్యనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అరుణ, నాయ కులు రాజేశ్వర్ రెడ్డి, నరసింహ, పర్వతాలు ముదిరాజ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మెరిట్ స్కాలర్షిప్‌కు విద్యార్థుల ఎంపిక

- ఎంఈవో ఎస్ చంద్రుడు నాయక్



నవతెలంగాణ- తెలకపల్లి

గత సంవత్సరం డిసెంబర్ 18న నిర్వహించిన జాతీయ మెరిట్ స్కాలర్షిప్‌కు మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలోని జెడ్పీఉన్నత పాఠశాలకు చెందిన అంజలి, రామాంజనేయులు, సంధ్య, చంద్రలేఖ, చరణ్ తేజ్, చిన్న, నిహారిక, అక్షర, సాయి తేజ, చందుసాగర్ అనే ఎనిమిదోతరగతి కి చెందిన పదిమంది విద్యార్థులు నేషన ల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు ఎంఈవో ఎస్ చంద్రుడు నాయక్ శుక్రవారం తెలిపారు. 2021- 22 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల నుంచి ఏడుమంది విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక కాగా, 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఏకంగా పదిమంది విద్యార్థులు ఎంపికై జిల్లాలోనే గౌరెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందని వారు తెలిపా రు. ఈ పరీక్షలో ఎంపికైనటువంటి విద్యార్థులకు 9వతరగతి నుంచి ఇంట ర్మీడియ ట్ వరకు ప్రతి సంవత్సరం వారికి 12 వేల రూపాయలను కేంద్ర ప్రభు త్వం అందిస్తుందని వారు తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను ఈ ఫలి తాల సాధనకోసం కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, నర్సింహులు, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీ నరసింహారెడ్డిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ చంద్రుడునాయక్, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపా ధ్యాయులు మల్లికార్జున్ అభినందించారు.

22న ఉద్యోగుల సమస్యల సాధనకు ధర్నా

నవతెలంగాణ -కందనూలు

కేజీబీవీలలో కాంట్రాక్టు పద్ధతిలో అతితక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న జిల్లా కలెక్టరేటు ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాఎం. శ్రీధర్‌శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పునను సరించి వారికి బేసిక్ పే ఇచ్చి ఉద్యోగభద్రత కల్పించాలని వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, హెల్త్‌కార్డులు మంజూరీ చేయాలనే తదితరడిమాండ్లతో మే22న కలెక్టరేట్ ఎదుట ఉద యం పదిగంటల నుంచి ధర్నా నిర్వహించబడుతున్నదని కేజీబీవీ యూఆర్ఎస్ ఉద్యోగ ఉపా ధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసినవారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.ఉమాదేవి కో-శాధికారి జె.బాల్‌రాజ్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

వేసవి దుక్కులపై అవగాహన

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వ్యవసాయ కళాశాల పాలెం వారి ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన గంగారం లో మినుము పంటక్షేత్ర ప్రదర్శన, వేసవి దుక్కులపై అవగాహన కల్పించారు. మినుము పంటలో పొలాల్లోకి తెగులు, తెల్లదోమ నివారణ చర్యలు గురించి తెలియజేశారు. వేసవి దుక్కులు చేసుకోవడంతో కలిగే లాభాలను గురించి వివరించారు. లోతు దుక్కులు చేసుకున్న రైతు పొలంలో సందర్శించారు. కార్యక్రమంలో దత్తత గ్రామ కన్వీనర్ డాక్టర్ శశిభూషణ్, ఎస్ సుమలత, భాను, గంగారం, ఏఈవో, రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ -కందనూలు

కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా ముం దస్తు జన్మదిన వేడుకలను నిర్వహించి, ఇటీవలే కలెక్టర్‌కు జన్మదినం సందర్భంగా అధికారులు సిబ్బంది కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్‌ను బొ కేలు, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ నెల 20న కలెక్టర్ జన్మదిన సందర్భంగా ఒక రోజు ముందస్తుగానే శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రామ్‌లాల్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీధర్ జి, డీటీడబ్ల్యూ కమలాకర్ రెడ్డి, పీడీ డీఆర్డీఏ నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసులుతో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ- తెలకపల్లి :

పదోతరగతి పబ్లిక్ పరీక్షలో పది జీపీఏ పాయింట్లు సాధించిన మం డల మెరిట్ విద్యార్థులకు శుక్రవారం మండల క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేసినట్లు మండల క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు ఇరువెంటి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్ర మంలో క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ప్రతినిధి పూరి రాజేష్, మండల అధ్యక్షుడు ఇరవేంటి శ్రీనివాసులు, జిల్లా మాజీ అధ్యక్షులు పూరి పర్వతాలు, మండల ఉపా ధ్యక్షుడు గుండూరు అర్జున్, కో-శాధికారి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో 2023-24 సంవత్సరానికి అడ్మిషన్లకు సంబంధించి కొత్తగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను నూతనంగా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని జిల్లాలో ఎక్కడాలేని విధంగా డైరీ సైన్స్ కోర్స్‌తోపాటు వివిధ వినూత్న కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దోస్త్‌వెబ్‌సైట్ ద్వారా కళాశాలకు వచ్చి నేరుగా అడ్మిషన్ పొందొచ్చునని అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లావాదేవీలు చెక్కుల రూపంలో నిర్వహించాలి

- ఆర్ ఎం మహేందర్ కుమార్

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రతి మహిళా సంఘాల లావాదేవీలు చెక్కుల రూపంలో నిర్వహించాలని ఆర్‌ఎం మహేందర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండల మహిళా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్‌ఎం మహేందర్‌కుమార్, వెంకటేష్, డీపీఎం ఫైనాన్స్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్నటువంటి వివిధపథకాల గురించి వివరించారు. పుస్తక నిర్వ హణ ప్రతి అంశాన్ని సమావేశ పుస్తకంలో నమోదు చేయాలని ప్రతి లావాదేవీలు చెక్కు రూపం లో చేయాలన్నారు. ప్రతి గ్రామ సంఘం ఒక మహిళా బ్యాంకుగా రూపొందించాలని తెలిపారు. అలాగే ఆడిట్ 2022 -23 సంవత్సరానికి సంబంధించిన పుస్తకాలు అన్ని మార్చి 31 నాటికి రాసి తీసుకోవాలని, తీసుకున్న తర్వాత సర్వసభ్య సమా వేశాలు గ్రామస్థాయిలో నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి బి నిరంజన్, మేనేజర్ నాగరాజు, అధ్యక్షురాలు, కార్యదర్శులు, సీసీలు నరసింహ, సుకునయ్య నిరంజన్, సుజాత, రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ - తిమ్మాజీపేట

నేడు మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కరుణశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ఉంటుందనిఆమె తెలిపారు. ఈ సమావేశానికి మండల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి వచ్చే ప్రతి అధికారి పూర్తి నివేదికలతో హాజరుకావాలని తెలిపారు.

ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

• జిల్లా కో కన్వీనర్ జీ. వెంకట్రాంరెడ్డి



ఊట్కూర్ : ఉపాధి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బాపూరు, పగిడిమారి గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రప్రభుత్వం నీరుగారుస్తున్నదని విమర్శించారు. పగిడిమారి గ్రామంలో గత సంవత్సరం చేసిన పనులకు కూలీలకు ఇప్పటి వరకు బిల్లులు రాని పరిస్థితి ఉందని, పని జరిగే ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించడంలేదని కూలీలు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కూలీలకు 15 రోజుల్లో డబ్బులు చెల్లించాల్సి ఉండగా సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లా అధికారులు స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా పిడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రతి కూలీకి 200 రోజుల పనిదినాలు కల్పించి, కనీస రోజుకూ రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకుడు శంకర్, కూలీలు నాగరాజ్, యాదయ్య కిష్టప్ప, భగవంతు, కనకదాస్ ,లక్ష్మి నర్సింలు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే.. క్రమబద్ధీకరణ

నారాయణపేట టౌన్ : వీఆర్ఏల పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను క్రమబద్ధీకరణ చేస్తామంటూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని సీఐటీయూ జిల్లా నాయకులు జీ. వెంకట్రామరెడ్డి, బలరాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు తమను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ విరోచిత పోరాటాలు చేయడం కారణంగానే రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు.

సీఎం చిత్రపటానికి పాలభిషేకం



ఊట్కూర్/ధన్వాడ : వీఆర్ఏలకు పే స్కేల్ ప్రకటించినందుకు శుక్రవారం మండలకేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే ధన్వాడ మండల అధ్యక్షరాలు లలిత ఆధ్వర్యంలో వీఆర్ఏలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి



మరికల్ : పెండింగ్ కేసులను పరిష్కరించాలని నారాయణపేట డీఎస్పీ కే సత్యనారాయణ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మరికల్ మండల కేంద్రంలోని సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు తదితర సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా వాహన దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, విక్రమ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాకొండ ఘటనపై ఫిర్యాదు

• బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ బొదిగెలి శ్రీనివాస్



మరికల్ : మండలంలోని రాకుండా సంఘటనపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు బీఎస్పీ నారాయణపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి బొదిగేలి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం బాధిత కుటుంబాలతో కలిసి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్,జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికల్ మండలం రాకొండ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు తవ్విన లోతైన ఇసుక తవ్వకాల గుంతలో పడి ముగ్గురు నిరుపేద కుటుంబానికి చెందిన బాలికలు ప్రాణాలు కోల్పోతే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. అధికార పార్టీ అండదండలతో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇసుక మాఫియాను ప్రోత్సహించడం ఫలితంగా ముగ్గురు నిరుపేద బిడ్డలు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీకి కొమ్ము కాస్తూ ప్రజల హక్కులను పోలీసులు కాలరాస్తూ తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధిత కుటంబాలకు న్యాయం జరిగేంత వరకు బాధితుల పక్షాన బీఎస్పీ పోరాటం చేస్తుందని తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన

ధరూరు : గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందికి, సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజుఎన్సిడి ప్రోగ్రా (కార్డియో పల్మోనరి రిససిటేషన్) వివరించారు. సీపీఆర్ లైఫ్ సేవింగ్ టెక్నిక్ శిక్షణను కార్యాలయ సిబ్బంది నేర్చుకుని , ఏ వ్యక్తికైనా , సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు, అత్యవసర వైద్య సేవలు అందించే వరకు సీపీఆర్‌ను తక్షణమే నిర్వహించి వ్యక్తి ప్రాణాలు కాపాడాలని సూచించారు. కార్యక్ర మంలో.. జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, ఏ యాదగిరి (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), సూపరింటెండెంట్ డీ. మదన్ మోహన్, రాజు, వరలక్ష్మి , తాసీల్దార్లు ఎల్లయ్య, ఎన్ కరుణాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ వైద్య సిబ్బంది, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ కె. మధుసూదన్ రెడ్డి , సూపర్వైజర్లు శ్యాంసుందర్, మక్సుద్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ బృందం పరిశీలన

ఊట్కూర్ : మక్తల్ పట్టణం లోని పీఎస్ నెంబర్ 155 లో ఓటింగ్ విధానంపై సి ఈ ఎస్ ఎస్ బృందం స్టడీ జరుగుతుందని, నారాయణ పేట నియోజకవర్గంలో మరికల్ మండలం గాజులయితండా సర్వే బృందం అధ్యయనం చేస్తుందని ఈ సీ ఎస్ ఎస్ ఆఫీసర్ జీ. ఈదయ్య అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని గెస్ట్ హౌస్‌లో ఆయన మాట్లాడుతూ అత్యధికంగా ఓటింగ్‌కు గల కారణాలను సంబంధిత కుటుంబాలను అడిగి వివరాలను బృందం సేకరిస్తుంది. ఓటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా కొత్తగా ఎన్రోల్మెంట్ అయ్యవారికి ఏ సంబంధిత అధికారులు సహకరిస్తున్నారని కనుకుంటున్నది ఇందులో భాగంగానే ఈ అధ్యయన బృందం 2018 ఎన్నికల అసెంబ్లీ నిర్వహణపై పోలింగ్ బూత్ లో వసతులపై అడిగి తెలుసుకుంటున్నదన్నారు.ఈ విషయాలని సమకూర్చి స్టేట్ ఎలక్షన్ ఆఫీసర్లకి రిపోర్టు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంల జీ ఈదయ, సెన్సు ఆరుగురు బృందం సభ్యులు ఎన్ రాజా సుధీర్, వీరేందర్, బీ మంగీలాల్, బి కృష్ణ, ఎన్ తిరుపతిరెడ్డి మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బృంద సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి : ఎస్పీ

ఊట్కూర్ : ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలని, క్రైమ్ రేటు తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఉట్కూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పోలీసులు క్రమశిక్షణ, సమయ పాలన పాటించాలన్నారు . నకిలీ విత్తనాలు, అక్రమ లిక్కర్ రవాణా పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్పీ. ఎన్ వెంకటేశ్వర్లు ఉట్కూరు పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించి పాత ఖండం కోటర్స్ నీ మొత్తం షాప్ చేయించాలని వాటి చుట్టూ ప్రహరీ నిర్మించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు.అలాగే బార్డర్ పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అక్రమ లిక్కర్ రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి నమోద వుతున్న కేసులు, కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సీడీ ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ఎస్పీతో పాటు సిబ్బంది మొక్కలు నాటి, పోలీస్ స్టేషన్ పరిసరాలు అంతా శుభ్రం చేయించి మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సీతయ్య, ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

• సీపీఎం సీనియర్ నాయకులు కిల్లెగోపాల్







ధరూరు : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం సీనియర్ నాయకులు కిల్లెగోపాల్ అ న్నారు. శుక్రవారం స్వాతంత్ర సమర యోధుడు, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట నేత, సీపీఎం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని జోగులాంబ గద్వాల జిల్లా టీఎన్జీవో హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కార్యకర్తలకు శాస్త్రియా ఆలోచన సుందరయ్య జీవిత విశేషాలు ఒక పూట క్లాసు సీనియర్ నాయకులు వివరించారు. జాతీయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి అని, దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మించడంలో మొదటి వ్యక్తి అని, తెలంగాణలో రజాకార్లకు, జమీందారులు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో ముఖ్యమైన పాత్ర వహించిన వ్యక్తి సుందరయ్య అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆకలి, పేదరికం , దోపిడీని అరికట్టాలని నిరంతరం తపించిన వ్యక్తి అని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు దేశంలో ఇలాంటి నాయకులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలని కులం, మతం, ప్రాంతం, డబ్బు చుట్టూ తిరుగు తున్నా యన్నారు. కమ్యూనిస్టులుగా కష్టజీవుల పక్షాన పోరా డుతున్న మనపై ఉన్నదని ఇదే సుందరయ్య కోరుకున్నదని ఇందుకు ప్రతి ఒక్కరూ నడుంభిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు వీవీ నరసింహ, ఏ నర్మదా, ఉప్పేరు నరసింహ,ఈశ్వర్, రాముడు, సవరణ, ప్రభుదాసు, టీ తిమ్మప్ప, తిరుమల, దేవదాసు, వెంకటేశు, శివ, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దామని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు అన్నారు. అల్లంపూర్ చౌరస్తాలోని విశ్వా శాంతి పాఠశాలలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మనపాడు మండల కేంద్రంలో సుందరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఎల్లవేళల కమ్యూనిస్టులు సిద్ధ ంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు రేపల్లె దేవదాసు , మద్దిలేటి, వెంకటేశ్వర్లు ,నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అలంపూర్ : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలని సీపీఎం మండల కార్యదర్శి బీ. నరసింహ పిలుపునిచ్చారు. అలంపూర్ మండల కేంద్రంలో సీపీఎం అధ్వర్యంలో సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య పేదల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. ఆయన నెల్లూరు జిల్లా వెలగం పాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో పుట్టిన పేద ప్రజల కొరకు సొంత తల్లిదండ్రుల్ని ఎదిరించి కూలీలు పెంచాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. తన 15 సవత్సరాల వయస్సులోనే దళితుల బావిలోని నీరు పెత్తందార్ల బావిలో పోసి సాహసం చేశారని అన్నారు. ఆయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటనికి నాయకత్వం వహించి పేదలకు 10లక్షల భూమి పంచడం జరిగిందని అన్నారు. పార్లమెంటుకు అందరూ కార్లలో వెళితే ఆయన మాత్రం సైకిల్ మీద వెళ్లి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు కె.నాగరాజు, సభ్యులు మౌలాలీ, అయ్యప్ప, సిద్ధయ్య గ్రామ ప్రజలు జోగులయ్యా, అయ్యన్న, రాముడు, బీసన్న, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో పోరాడుదాం

నారాయణపేట టౌన్ : పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పేదలకు కూలి పెంచాలని, భూములు పంచాలని పోరాడుదామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. శుక్రవారం దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో ఉపాధి పని ప్రదేశంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా అలగాని పాడు గ్రామంలో సంపన్న కుటుంబంలో పుట్టినా పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితం పేదలకు అంకితం చేశారని, ఆయన యావదాస్తిని బీదవారికి పంచి ఆదర్శంగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. 1934లో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న కూలీ, భూమి సమస్య పరిష్కారం కావాలని వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారని అన్నారు. నాటి నుంచి నేటి వరకు దేశ వ్యాప్తంగా 20 రాష్ట్రాలలో వ్యవసాయ కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకోసం రానున్న కాలంలో పెద్ద ఎత్తున కూలీలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహాధర్నాకు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్ కార్మిక సంఘం దామరగిద్ద మండల కార్యదర్శి శివకుమార్, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి, రైతు సంఘం నాయకులు వెంకటప్ప, రాములు, సుందర్, రేణమ్మ అంజమ్మ, పెంటమ్మ గోవిందమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమీకృత మార్కెట్ యార్డ్ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

ధరూరు : సమీకృత మార్కెట్ యార్డ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో నిర్మిస్తున్న వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణ పనులను కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవలతో కలిసి పరిశీలించారు. సమీకృత మార్కెట్ యార్డులోని వెజ్, నాన్ వెజ్ మార్కెట్, సూపర్ మార్కెట్, జనరల్ స్టోర్ దుకాణాల పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. వెజ్ మరియు నాన్ వెజ్, కూరగాయల, చేపల మార్కెట్ , టైలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. గంజి రోడ్డు పట్టాణ అభివృద్ధిలో బాగంగా శానిటేషన్ పనులను పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ కింద చేపట్టిన శానిటేషన్ పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద జరుగుతున్నా నిర్మాణ పనులను పర్యవేక్షించారు. మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద రూ.51. 72 లక్షలతో నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే సూచన ఉన్నందున గదులు లేక బాలికలు తిరిగి వెళ్ళిపోతున్నారని ప్రిన్సిపాల్ _ కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పక్కనే ఉన్న ఆర్ అండ్ బీ కార్యాలయం బాలికల పాఠశాలకు ఇస్తున్నందున ఆర్ అండ్ బీ కార్యాలయంలోనిర్మాణ పనులు చేపట్టి వాడుకోవాలని సూచించారు. అనంతరం గద్వాల్ మండలం లత్తి పురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీ ఈఓ సిరాజుద్దీన్, ఆర్ అండ్‌బీ ప్రగతి, డీఈ రవీందర్, డీఆర్డీఓ ఉమాదేవి, తాహసీల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మార్కెట్ యార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అదనపు గదుల నిర్మాణానికి స్థల పరిశీలన

గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాలికలకు అదనపు తరగతుల గదుల నిర్మాణం కోసం పక్కనే ఉన్న శిథిలావస్థకు చేరిన ఆర్ అండ్ బీ కార్యాలయాన్ని కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల సౌకర్యార్థం అదనపు గదులు నిర్మాణం చేయడం కోసం పక్కనే శిథిలావస్థకు చేరిన ఆర్ అండ్ బీ కార్యాలయంను తొలగించి ఆ ప్రాంతంలో విద్యార్థులకు అదనపు గదులు, ప్రహరీ నిర్మాణం,స్టోర్ రూమ్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థినులకు అన్ని మౌలిక సదుపాయాలతో అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కౌన్సిలర్స్ మురళి, శ్రీను, గోవిందు, బీఆర్ఎస్‌నాయకులు రమేష్ నాయుడు కోటేష్, శేఖర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

జిల్లాలో వరి పండించిన రైతులకు ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ వల్లూరు క్రాంతి మిల్లర్లను ఆదేశించారు.శుక్రవారం కల్లెక్టరేట్ సమావేశపు హాల్‌లో మిల్లర్లు, ఎనఫోర్స్ మెంట్ డిప్యూటీ తాహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మిల్లు కెపాసిటీని బట్టి వరి ని దిగుమతి చేసుకోవాలని, మిల్లును రోజు ఉదయం , సాయత్రం 3 ఏ సి కె వరకు చేస్తే మీ లక్ష్యాన్ని పూర్తి చేయవచ్చని డిప్యూటీ తాహసీల్దార్లు (ఎంపోర్సుమేంట్) ప్రతి మిల్లును తనిఖీ చేయాలని ఆదేశించారు.మీకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మిల్లుల వారీగా పెండింగ్‌లో ఉన్న వరిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరపరాల అధికారి రేవతి, డి ఎం ప్రసాద్‌రావు, ప్రసిడెంట్ శేఖర్ రెడ్డి, మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

ధరూరు : జిల్లా కేంద్రంలోని 21వ వార్డు నల్లకుంట కాలనీలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. నేటి నుంచి నెల రోజుల పాటు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ పారిశుద్ధ్యం అన్ని వార్డులో డ్రైనేజీ, రోడ్డు, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు రానున్న వర్షాకాలంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రత్యేకంగా కార్యక్రమం ఏర్పాటు చేసి అన్ని వార్డులను డ్రైనేజీ వ్యవస్థను, రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారంను పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్ నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్‌పై ఒత్తిడి చేయడం అప్రజాస్వామికం

• పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట జిల్లా కన్వీనర్ వెంకట్ రాములు

మరికల్ : జర్నలిస్ట్ తులసిచంద్ చెప్పిన విషయాలన్ని నిజం అని, ఆయనపై ఒత్తిడి చేయడం అప్రజాస్వామికం అని పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట జిల్లా కన్వీనర్ వెంకట్ రాములు, ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ ఎదురుగా ఎగ్లాస్పూర్ గేటు వద్ద స్వతంత్ర జర్నలిస్ట్ తులసి చందు చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ పై చెప్పిన విషయాలన్ని నిజాలని ప్రజా ప్రెస్ మీట్ నిర్వహించారు. మరికల్ మండలం చిత్తనూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జూరాల ఆర్గానిక్ ఫార్మ్స్ , ఆగ్రో ఇండస్ట్రీస్ అనే ఇథనాల్ కంపెనీ పై స్వతంత్ర జర్నలిస్టు తులసి చంద్ , రెండు వీడియోలను యూట్యూబ్లో అప్ లోడ్ చేశారన్నారు. మొదటి వీడియో బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఇథనాల్ పాలసీ ప్రజల ఆహార భద్రతకు పెనుముప్పుగా పరిణమించనున్నదని, అది ఒక బ్లాక్ హెూల్ మాదిరిగా ఆహార ధాన్యాలను తినేస్తుందని విశ్లేషించారు. రెండో వీడియోలో చిత్తనూర్ ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా దానిని రద్దు చేయలని బాధిత గ్రామాల ప్రజలు సంవత్సర కాలంగా పోరాడుతున్న విషయాలను చిత్రీకరించారన్నారు. ఈ రెండు వీడియోలు విడుదలైన తర్వాత వాటిని వీక్షించిన కంపెనీ యజమానులు డైరెక్టుగా తులసి చందుకు, ఫోన్ చేసి మీరు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, అక్కడ ప్రజలు ఎవరూ లేరని, కొందరు రాజకీయాలు చేస్తున్నారని, వాటిని మీరు నిలుపుదల చేయాలని ఒత్తిడి చేశారని పేర్కొన్నట్లు తెలిపారు. పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట జిల్లా కన్వీనర్ వెంకట్ రాములు, ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, మాట్లాడుతూ ప్రజల వద్దకు వచ్చి తమ అభిప్రా యాలను తెలియజేయవచ్చు.. అంతేకాని స్వతంత్ర జర్నలిస్టులపై ఈవిధంగా ఒత్తిడి చేయడం సరియైందికాదని అన్నారు. జర్నలిస్ట్ ఒత్తిడి చేయడం, ట్రోలిం గ్‌లకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కుల అస మాన తల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, జిల్లా కన్వీనర్ ఎస్.లక్ష్మయ్య, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. కృష్ణ, జిల్లా నాయకులు మహాదేవ్,నారాయణ, తెలంగాణ ప్రజల పార్టీ అధ్యక్షులు మురళీకృష్ణ, అడ్వకేట్ సుదర్శన్,చిత్తనూర్ యువక మండలి నాయకులు మురళి, మణివర్ధన్ రెడ్డి, చక్రవర్తి,వెంకటేశ్వరమ్మ, ఎక్లాస్పూర్ యువక మండలి నాయకులు బండారి మల్లేష్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రజా ప్రెస్ మీట్ బాధిత గ్రామాల ప్రజలు సుమారు 300 మంది, చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు రైతులు ,మహిళలు పాల్గొన్నారు.



కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాల యాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రభు త్వ భూములను కాపాడాలని అధికారులకు ఆదేశించారు. తాసిల్దార్ దానయ్యతో కలిసి సర్వేనెంబర్ 462 లో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అందులో పిచ్చి మొక్కలను తొలగించి ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు ఆదేశించారు.

ఎస్పీని కలిసిన డీపీఆర్ఓ

నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాకు నూతనంగా వచ్చిన పోరా సరఫరాల అధికారి ఎండీ రషీద్ నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. డీపీ ఆర్ఓకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను విలేకరుల దృష్టికి చేరవేసి ప్రజలకు సమాచారం అందేలా కృషి చేయాలని అన్నారు.

'కంటి వెలుగు' సద్వినియోగం చేసుకోవాలి

ఊట్కూర్ : కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమంగళ ,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సురేష్ , వైద్య సిబ్బంది , ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని ఆలూరు బరిగేర తుమ్మలచేరువులో గ్రామాలలోని 409మందిని పరిశీలించారు. 26మందికి అద్దాలు అందజేశారు. 33 మందికి ఆర్డర్ గ్లాసులు పంపినట్లు డాక్టర్ తిమ్మప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భారతి, ఆశా కార్యకర్తలు, సాయిచరణ్ స్వర్ణలత, సూపర్వైజర్ ,ఏఎన్ఎం , సమీరా కౌసర్, బాలమ్మ , రావెల పాల్గొన్నారు.

ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలి : ఎంపీడీఓ

ఊట్కూర్ : గ్రామంలో సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో కాళప్ప అన్నారు.శుక్రవారం మండలంలోని పగిడిమారిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సామూహిక ఇంకుడుగుంతలు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులకు సూచించారు. సామూహిక ఇంకుడు గుంతల పను లను ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

ఊట్కూర్ : భవన నిర్మాణం తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పులి మామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ సూర్యగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో దాదాపు 50 రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సీ ఎస్ సీ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీఎస్‌సీ హెల్త్ కేర్‌జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్. నయుం (ఊట్కూర్) కార్మికులు, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల మండల కేంద్రంలో శుక్రవారం మాల పెద్ద రంగన్న లత్తిపురం గ్రామంలో శుక్రవారం ఉదయం: 11 గంటలకు ఆయన నివసిస్తున్న గుడిసె విద్యుదాఘాతంతో దగ్ధమైంది. దీంతో గుడిసెలో ఉన్న వస్తువులు(బియ్యము ,బట్టలు తదితరవి కాలి పోయాయి. కట్టుకున్న బట్టలు మాత్రమే మిగిలాయి. ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధిత కుటుంబసభ్యులు కోరారు. సాయం చేసే వారు సెల్.6302240887ఫోన్‌పే లేదా గూగుల్ పే చేయాలని కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం

నారాయణపేట టౌన్ : ఈ నెల15 మే న నవతెలంగాణ పత్రికలో వచ్చిన దుర్గంధం అనే కథనానికి ప్రభుత్వ అధికారులు ,పాలకులు స్పందించి నారాయ ణపేట మున్సి పాలిటీ పరిధిలో గల13వ వార్డులో రోడ్డు పనులు ప్రారం భించారు. ప నులు ప్రారంభిం చడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. పనులను పర్యవేక్షించడానికి సంబంధిత మిషన్ భగీరథ అధికారులు ఎవరూ లేకపోవడం గమనార్హం. కాంట్రాక్టర్ రమేష్‌ను ఈ విషయంపై వివరణ కోరగా.. మాకు ఈ రోడ్డు వేయడానికి బిల్లులు రావడం లేదు.. నష్టం ఉన్నదని వాపోయారు. ఈ విషయాన్ని సంబంధిత మిషన్ భగీరథ ఏఈని అడగగా మున్సిపల్ చైర్ పర్సన్ రోడ్డు వేయమని చెప్పడంతో రోడ్డు వేస్తున్నామని, రోడ్డుకు నిధులు లేవని మున్సిపా లిటీలో ఇందుకు సంబంధించిన బిల్లులు లేవని పేర్కొన్నారు. నాణ్యత లేకుండా నాసిరకంగా రోడ్డు పనులు చేస్తున్నారని వార్డు ప్రజలు వాపోతున్నారు.